“రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీలో ఎవరైనా మస్జిదులోనికి ప్రవేశిస్తే, అతడు కూర్చునే ముందు రెండు రకాతుల నమాజు (తహియ్యతుల్ మస్జిద్ నమాజు) ఆచరించాలి.”

అబీ ఖతాదా అస్’సలమీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీలో ఎవరైనా మస్జిదులోనికి ప్రవేశిస్తే, అతడు కూర్చునే
ముందు రెండు రకాతుల నమాజు (తహియ్యతుల్ మస్జిద్ నమాజు) ఆచరించాలి.”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధిస్తున్నారు – ఎవరైనా ఏ సమయములోనైనా, ఎందుకొరకైనా మస్జిదుకు వచ్చి అందులోనికి ప్రవేశించినట్లయితే, అతడు మస్జిదులో కూర్చునే ముందు రెండు రకాతుల నమాజు ఆచరించాలి - ఆ రెండు రకాతుల నమాజు ‘తహియ్యతుల్ మస్జిద్’ (మస్జిదునకు గౌరవ సూచకంగా చేయబడే నమాజు) అనబడుతుంది.

http://www.sunnah.global/hadeeth/te/show/65091